ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 20 జూన్, 2025 | పేజీలు :08

## నియోజకవర్గంలో సబ్‌స్టేషన్లు ప్రారంభం




2 లో

# ప్రైవేటు..దోపిడీ...!

- మేము చెప్పిన బుక్ స్టాల్‌లో పాఠ్యపుస్తకాలు తీసుకోవాలని హుకుం
- ప్రైవేటు పాఠశాలలో భారీ దోపిడీ చేస్తున్న వైనం
- ప్రభుత్వ ఆదేశాలకు తూట్లు పోడుస్తున్న ప్రైవేటు పాఠశాలలు
- పర్యవేక్షణ అధికారులు పట్టింపేది..?
- తల్లి తండ్రులకు తప్పని భారం...




**ప్రజాపక్షం / మెట్ పల్లి :** పట్టణంలోని పాలు ప్రైవేటు పాఠశాలలు, అధిక ఫీజులు పెంచి సమాన్య తల్లిదండ్రుల పై పెను బారం మోపుతూ, విద్య దందాను కోనసాగిస్తున్నారని తల్లి దండ్రుల నుండి విమర్శలు వెల్లు వెతుతున్నాయి, గ్లో బుల్ ప్రచారం చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రభంజనం అంటూ కరపత్రాలను తయారు, చేసి పంచుతూ తల్లి తండ్రులను ఆకర్షణ పేరుతో బుట్టలో వేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు మొదలు పెట్టారు. పాఠశాలలో జాయిన్ అయ్యేటప్పుడు మా పాఠశాలలో సీసీటీవీ కవరేజ్ , స్మార్ట్ టెక్నాలజీ డిజిటల్ క్లాసులు రూమ్స్, స్మార్ట్ బోర్డులు , సెలబ్రెషన్స్, ఈ వెంట్స్ , ఎక్సాక్రో సర్కులర్ యాక్టివిటీస్, కమ్యూకికేషన్స్ స్కిల్స్, ఎంప్లాయి మెంట్స్ స్కిల్స్ , స్పోర్ట్ స్పెషల్ కేర్, ఎవరేజ్ స్టూడెంట్స్ , బిలో ఎవరేజ్ స్టూడెంట్స్, సైన్స్ ల్యాబ్ , ఇంగ్లీష్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాలు తో పాటు నోవోదయ కోచింగ్ సైనిక్ పాఠశాల ఎంట్రన్స్ కోంచింగ్ మొయిన్స్, ఎంసెట్ , ఇలా పలు రకాల సదుపాయాలు ఉన్నాయంటా మాయ మాటలతో చెర్చుకున్న తర్వాత మొదటి రోజే బుక్స్. యూనిఫామ్ అంటూ ఫీజులతో చుక్కలు చూపిస్తున్నట్లు తల్లిదండ్రులు విమర్మిస్తున్నారు,

*** ప్రారంభమై నెల తిరగకముందే అడ్వాన్స్ ఫీజుల జులూమ్...!**

వీటితో పాటు పాఠశాలో ప్రారంభమై నెల తిరగకముందే ఆడ్వాన్స్ ఫీజులంటు కోత్త రకం దందాకు పలు పాఠశాలలు ముక్క పిండి వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రుల దగ్గర నుండి ఆరోపణలు విసిపిస్తున్నాయి, ప్రైవేటు విద్యా దందా రోజురోజుకు విపరీతంగా పెరిగి పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారంగా మారాయని, ప్రభుత్వం సూచించిన ఫీజుల కంటే అదనంగా వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా కోనసాగిస్తూ పట్టణంలో కోని

తరువాయి 2లో

## సిసి కెమెరాల ఏర్పాటుకు
# చర్యలు

### ఎస్‌పి కాంతిలాల్ పాటిల్



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :**జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్‌పి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. పోక్సో, ఎస్‌సి, ఎస్‌టి కేసులలో దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, బాధితులకు వేగంగా పరిహారం అందేలా చూడాలన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

**అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం**

గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌పి ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్‌ను గుర్తించి, గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**వర్షాకాల ప్రణాళికలు, రోడ్డు భద్రత**

వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి, పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ డిఎస్‌పి రామానుజం, డిసిఆర్‌బి డిఎస్‌పి విష్ణుమూర్తి, జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




2 లో

# చదువుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలి



### సంక్షేమ వసతి గృహ అధికారుల నమీక్షలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్..

**ప్రజాపక్షం/బైంసా:**విద్యార్థులకు చదవుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని,ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కస్తూరిబా,మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు,ఆశ్రమ పాఠశాల,మోడల్ స్కూల్,ఇతర హాస్టళ్ల అధికారులచే సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రతి వసతి గృహంలో టీచింగ్ పోస్టులు,నాన్ టీచింగ్

తరువాయి 2లో

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణం లోని తిప్పాపూర్‌లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మ దిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడు తూ...రాహుల్ గాంధీకి వేములవాడ రాజన్న ఆశీస్సులు ఎ ల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నానని. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు శ్రీనివాస్ గౌడ్,కని కరపు రాకేష్, రజాక్, సాబీర్, పీర్ మొహమ్మద్, కట్కూరి శ్రీనివాస్, గూడూరి మధు, సయ్యద్ సాబీర్, షాహిద్, మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**హుజురాబాద్ :** దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిల దీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రా హుల్ గాంధీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ ఒడితెల ప్రణవ్ అన్నారు. ఏఐసిసి అగ్రనాయ కుడు, ఎంపి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా హు జురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా బాణా సాంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ డైరె క్టర్లు యువజన విభాగం, మహిళా అధ్యక్షురాలు, యు వ జన కాంగ్రెస్ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సేవాదళ్ అనుబంధ సం ఘాల అధ్యక్షులు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### కేక్ కట్ చేసిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి:** రాహుల్‌గాంధీ జన్మదినం మనందరికి కూడా శుభదినంగా భావించాలని మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. కాంగ్రెస్ నాయకులు అల్లాల రమేష్ జన్మది న సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేం ధర్, కొత్త మోహన్, పిప్పరి అనిత, పుప్పాల అశోక్, బండ శంకర్, అనుమల్ల చంద్రం, రమేష్‌రావు, నక్క జీవన్, రా జేందర్, గంగాధర్, నేహాల్, రఘువీర్‌గౌడ్, మాజీ సర్పం చ్‌లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు పాల్గొన్నారు.

**ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు.. ఈ కార్య క్రమంలో సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్,ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రత్న కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు ఆకోజ్ అశోక్ చారి, తాటిపాముల శంకర్, గుడి కొండాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు లక్కం రాజు పాల్గొన్నారు.

**ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదినం సంధర్బంగా హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆద్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు, కనుమల సంపత్, గూడెపు సారంగపాణి, కనుమల్ల రామకృష్ణ, వంగ రామకృష్ణ, మారె పల్లి ప్రశాంత్, గంగారం మహేష్, గూడెపు ఓదెలు, దేవ స్థానం ధర్మకర్తలు మూడెత్తుల మల్లేష్, గొడిశాల పరమే శ్వర్, ఎడ్ల కిషన్ రెడ్డి తదితరులున్నారు.

**చొప్పదండి:**కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ జన్మదినం సంధర్బంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడు కలు ఘనంగా నిర్వహించారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ అత్యున్నత పదవి చేపట్టాలని, వారి నాయకత్వంలో భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ఆశా భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, వ్యవసాయ మార్కెట్ క మిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గు ర్రం నీరజ భూంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పె రుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిపి ఒళ్లాల కృష్ణహరి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడిపాల్గొన్నారు.

**గంగాధర:** ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడు కలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గంగాధర మండలం లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ పేరు రాసి ఉన్న కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధ్యక్షుడు పురు మల్ల మనోహర్, నాయకులు జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, దు బ్బాసి బుచ్చన్న, సత్తు కనుకయ్య, మార్కెట్ కమిటీ వైస్ చై ర్మన్ తోట కరుణాకర్, పడితపల్లి కిషన్, కొలిపాక స్వామి, వేమల అంజి, వేముల భాస్కర్, గుజ్జుల బాపురెడ్డి, కర్ర బా పురెడ్డి, కోలపురం లక్ష్మణ్, రుద్ర మల్లేశం, గరిగంటి కరు ణాకర్, బెజ్జంకి కళ్యాణ్, మంత్రి మహేందర్, పానుగంటి సత్యం, గంగాధర సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏఐసిపి అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మ దిన వేడుకలను సిరిసిల్ల పట్టణ కేంద్రం లోని గాంధీ చౌర స్తాలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు, గడ్డం నరసయ్య, కల్లూరి చందన, చక్రధర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బొప్ప దేవయ్య, వెంకటరమణ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గొల్లపల్లి :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్ సభ పక్ష నాయ కుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం జగి త్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ..ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురం శెట్టి గౌతమ్, మాజీ సర్పంచ్ లు చిర్ర గంగాధర్ ,సరసాని తిరుపతిరెడ్డి ,పురం శెట్టి వెంకటేష్ ,మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులు రాపల్లి గంగన్న ,రాజారావు ,కొంద్ర గంగారెడ్డి ,దాసరి తిరుపతి ,గడప రవి ,ఆవు నూరి శ్రీధర్ ,సుద్దాల శేఖర్ ,ఆకుల సుమన్ ,ఓరగంటి తిరుపతి ,ఓర్సు విజయ్ ,నల్ల విక్రం రెడ్డి ,ఆవుల ప్రవీణ్ యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డిపేట :**మండలంలో ఏఐసీసీ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరి పారు.గురువారం బొప్పాపూర్,గొల్లపల్లి ప్రధాన కూడలి వద్ద కేక్‌ను కట్ చేశారు.షేక్ సాహెబ్ అద్వర్యంలో వేడుక లను నిర్వహించారు.దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబం అని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వంగగిరిధర్‌రెడ్డి,మర్రి శ్రీనివాస్‌రెడ్డి.నారయణరెడ్డి,రాజేశం గుప్తా,ఎల్లయ్య,నాగిరెడ్డి,దండుశ్రీనివాస్ కాంగ్రెస్ మండల నాయకులు లక్మ్మారెడ్డి,నర్సయ్య తదీతరులున్నారు.












## ప్రైవేటు..దోపిడీ..!

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలల యాజమాన్యాలు అందిన కాడికి లక్షలు దోచుకుంటున్నారు.సంబంధిత అధికా రులు ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా ఎం దుకు మౌనం వహిస్తున్నారని పట్టణ ప్రజలు ప్రశ్నల వర్షం విసిపిస్తున్నాయి...

* **ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు ...?**

**అనుమ**తి లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ మెట్ పల్లి నగర శాఖ కార్యదర్శి మంగళపల్లి మారుతి, ఎంఈఓ చంద్రశేఖర్ కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్ర మంగా పాఠశాలల యాజమాన్యాలు పాఠ్యపు స్తకాలను అమ్ముతున్నారు. మరికొన్ని పాఠశా లల యాజమాన్యాలు వారు చెప్పే బుక్ స్టాల్ ల నుండి పాఠ్యపుస్తకాలు తెచ్చుకోవాలని హు కుం జారీ చేస్తున్నారు. గత 2024 సంవ త్సరం కంటే 2025 సంవత్సరం అత్యధిక ఫీ జులను వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపణలు వెల్లువత్తుతున్నాయి, ఇకనైనా రా ష్ట్ర ప్రభుత్వం ఈ ఫీజుల దోపిడి పై జిల్లా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకొనే ఆదేశాలు వెంటనే అమలు చేయాలని అన్నారు. ఇలానే జరుగుతే రాష్ట్ర మొత్తం ఏబీవీపీ ఆధ్వర్యం లోఅందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## చదువుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు .ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత,విద్యార్థుల సంఖ్యను పెంచితే సౌకర్యాలు ఉన్నాయన్న విసయంపై ఆరా తీశారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు మేస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు, ఎంత అందుతున్నాయి.ఇంకా కావాల్సిన సౌకర్యాలు ఏమైన ఉన్నాయా అన్న విషయంలో ఆరా తీశారు.సౌకర్యాలపై అడిగి తెలుసుకుని,మేజర్,మైనర్ రిపేర్స్ వివరాలు రాబట్టారు.ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉన్న చోట రానున్న రోజుల్లో ఇబ్బందులు కలగకుండా బాలికలకు డి గ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామ న్నారు.స్థలం,గదులు ఉన్నా యా అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రెసిడెన్షియల్ పాఠశాలలకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో మరింత సంఖ్యను పెంచే యోచనలో ఉన్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు.ప్రవేశ పరీక్షల ద్వారా ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వం దూర ప్రాంతంలో ప్రవేశం ఇవ్వడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సౌకర్యాలు కల్పించి, వారి వారి జిల్లాలోని అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.బీసీ వెల్ఫేర్,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైనా విద్యార్థులకు దూర ప్రాంతంలో వారికి అవకాశం ఇవ్వడం ద్వారా రెసిడెన్షియల్ చదువులకు దూరం కావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.మా పిల్లలను బదిలీ చేయించండని ప్రతిరోజు పదుల సంఖ్యలో అర్జీలు వస్తున్నాయని,విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు.వర్షాకాలం ఉన్న తరుణంలో చిన్నారులకు వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించడంతోపాటు,నాణ్య మైన ఆహారాన్ని అందించాలని ప్రైవేటుకు దీటుగా వసతి గృహాలు ఉండాలని ఆయన అధికారులకు సూచించారు.మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన సమీక్ష సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది.ఒక్కో అధికారిని పిలుస్తూ ఆయన పూర్తి వివరాలు రాబట్టారు.సమీక్షలో వార్డెన్ లు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో సబ్‌స్టేషన్లు ప్రారంభం

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం నియోజకవర్గం పరిధిలో పలు విద్యుత్తు సబ్ స్టేషన్లను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సదు పాయాలు అందించడమే లక్ష్యమన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని శారదానగర్, రాంమం దిర్ ఏరియాల్లో రూ.2.40 కోట్లతో నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్లను ప్రారంభించారు. వీటి పరిధిలో 8మెగావాట్ల సామర్థ్యం గల ట్రా న్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినందున లో వోల్టేజీ సమస్య లేదని తెలిపారు. గోదావరిఖని పీజీ సెంటర్ సబ్ స్టేషన్‌లో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించారు. సబ్ స్టేషన్‌పై అధిక లోడును తగ్గించడానికి, 24 గంటలు విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన కరెంటును ఎలాంటి అంతరాయం కలగకుండా అందించ డానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా అంతర్గాం మండలంలో రూ.2.29 కోట్ల వ్యయంతో నిర్మి స్తున్న 33/11 కెవి సబ్‌స్టేషన్‌కు ఎమ్మెల్యే మక్క న్‌సింగ్ శంకుస్థాపన చేశారు. ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, డీఈ ప్రభాకర్, ఏడీఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండ లంలోని వెనుగుమట్ల గ్రామ మాజీ సర్పంచ్ సురిగినేని కమలాకర్ రావు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయప డగా గురువారం వారిని పరామర్శించి ఆరోగ్య విషయా లను అడిగి తెలుసుకున్న మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ వారి వెంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గో స్కుల జలంధర్ ,మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య ,వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ,మాజీ ఏఎంసీ చైర్మన్ కాంపల్లి హన్మాండ్లు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ గందే వెంకట మాధ వరావు ,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎల్లాల నారా యణరెడ్డి ,ఇప్ప మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ ,లక్ష్మణ్ రావు ,అజిత్ రావు ,రంజిత్ రావు,గంగారెడ్డి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీలుగా పని చేస్తున్న పిల్లలను బడిలో చేర్చిన మాజీ జడ్‌పిటిసి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**వ్యవసాయ క్షేత్రంతో దినసరి కూలీలుగా పని చేస్తున్న కూలీల పిల్లలను వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మాజీ జడ్పీటీసీ చీటిలక్ష్మణ్‌రావు చేర్పించారు.గురువారం హరిదాస్‌నగర్‌కు చెందిన ఇద్దరు చిన్నారులను చేర్పించడంపట్ల గ్రామస్థులు హర్షించారు. జడ్పీటీసీఔదార్యం పట్ల ఉపాధ్యాయులు అభినంచారు.

# నేరాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** నేరాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా లీగల్ అథారిటీ సెక్రెటరీ స్వప్న రాణి అన్నారు. గురువారం మండలంలోని నీరుకుల్ల గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి మాట్లాడుతూ ముఖ్యంగా నేడు సమాజంలో యువత మద్యపానానికి అలవాటై మత్తులో ఉంటూ తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువతను దారిలో పెట్టాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. బాధ్యతగా చట్టాలపై అవగాహనను కలిగి ఉండి నేరాల నియంత్రకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అంతేకాకుండా మహిళలు పిల్లల్ని పెంచి వారిని ప్రయోజకులను చేసే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. మహిళలు లైంగిక వేధింపులకు, వరకట్న వేధింపులకు బలవుతున్నారని మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని ఫోక్సో కేసు వంటివి నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందని అవగాహన కల్పించారు. నిరుపేదలు న్యాయవాదికి వారి సమస్యలపై ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఉంటే కోర్టులో దరఖాస్తు చేస్తే సంబంధిత వ్యక్తికి ఎలాంటి డబ్బులు లేకుండా న్యాయ సేవాసాధికారిక సంస్థ ఆధ్వర్యంలో వాదించే విధంగా చర్యలు చేపట్టామని సూచించారు. ఫ్రీ లీగల్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్స్ పట్ల వారికి తిండి పెట్టక బాగోగులు చూసుకోకుంటే తల్లిదండ్రులు రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారికి నెలవారీగా బత్యం చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేస్తారని ఒకవేళ కుటుంబ సభ్యులపై భూమి రిజిస్ట్రేషన్ చేస్తే దానిని రద్దు పరచే అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు. చిన్న చిన్న తగాదాల వల్ల జరిగే గొడవలతో కోర్టుల చుట్టూ తిరిగే అవకాశం లేకుండా సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలన్నారు. న్యాయవాదులు మామిడిపల్లి శరత్ కుమార్, భాను కృష్ణ, ఝాన్సీ, గ్రామ స్పెషల్ అధికారి సచిన్ కార్యదర్శి సునీత తో పాటు పొ న్నం చంద్రయ్య గౌడ్, దాసరి సతీష్,రమేష్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మినీ జెసిబి వాహనం ప్రారంభం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగర అభివృద్ధికి, పారిశుధ్య నిర్వహణకు అవసరమైన మినీ జెసిబి యంత్రం వాహనాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ గురువారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.30 లక్షలతో కొనుగోలు చేసిన మిని జెసిబి యంత్రం నిర్వహణ పనులకు ఉపయోగపడ్తుందన్నారు. ఓపెన్ డ్రైన్లు ఎప్పటికపుడూ శుభ్రం చేయడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ, డిప్యూటి కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఈఈ రామన్, మాజీ కార్పొరేటర్ మహంకాళిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి భారీ స్పందన



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పోతారం గ్రామంలో ఎడ్ల వెంకటమ్మ స్మారకార్థం ఎడ్ల వెంకటమ్మ చారిటీ ఆధ్వర్యంలో గురువారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో గ్రామస్తులకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు, మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు నిరుపేద ప్రజలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు, ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించు కోగలరని చైర్మన్ తెలిపారు. నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఎడ్ల వెంకటమ్మ చారిటీ శ్రీ వైద్య ఫౌండేషన్, అలాగే మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల వెంకటమ్మ చారిటీ ఫౌండర్ ఎడ్ల శ్రీనివాస్, చారిటీ చైర్మన్ ఎడ్ల సుమంత్,యూత్ నాయకులు ఎడ్ల ఆదిత్య,బండి లిరిష్, నరేందర్, సమ్మరాజు,రమేష్,శ్రీ వైద్య ఫౌండేషన్ ఛైర్మెన్ బుద్దార్తి సతీష్ కుమార్, మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, డాక్టర్ సురేష్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, కో ఆర్డినేటర్ శ్రీకాంత్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన

### బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** వికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన కొనసాగుతుందని బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం కనుకుల శక్తి కేంద్ర పరిధిలో వికసిత భారత్ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దశ,దిశకు మార్చిందని, భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నాడు. 1 సంవత్సరాల మోదీ ప్రభుత్వంలో చేసిన వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిలో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపిజ్జారని తెలిపారు. 370 ఆర్టికల్ నోట్ల రద్దు జీఎస్టీ ,మేకిన్ ఇండియా ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్నవి చారిత్రక, సాహసోపేత నిర్ణయాలు అన్నాడు. అన్నదాతలకు అండగా , విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీకి దక్కుతున్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జి కొమ్మిడి కుమార్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వడ్లకొండ శశివర్ధన్, కొమ్మిది రాజేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ , సీనియర్ నాయకులు పింగళి సమ్మిరెడ్డి, నర్సింగోజు రమేష్, శేఖర్ మాస్టర్, మెంగాని కుమార్, ఆకుల లక్ష్మ ణ్, సుబ్బాని సురేష్, డి శ్రీనివాస్, అప్పని సురేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఆరోగ్య ప్రచార వైద్య శిబిరాలను సద్వినియోగించాలి

### అదనపు జిల్లా వైద్యాధికారి డా.సుధా రాజేంద్ర



**ప్రజాపక్షం/చొప్పదండి:**సమగ్ర ఆరోగ్య ప్రచారం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు వైద్య అధికారిని డా.సుధా రాజేంద్ర తెలిపారు. గురువారం చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మొబైల్ ఐసిటిసి, మొబైల్ టీం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని జిల్లా అదనపు వైద్య అధికారి డా.సుధా రాజేంద్ర హాజరై మాట్లాడారు. ఐహెచ్‌సి ఆరోగ్య శిబిరంలో భాగంగా అందరికీ వివిధ వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు జరిపి మందులను అందజేస్తామని తెలిపారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.అరుణ, పల్లె దవాఖాన, వైద్యులు డా.అద్నాన్, సిహెచ్‌వో రవి నాయక, సూపర్‌వైజర్ శోభ, ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్, స్టాఫ్ నర్స్ వెన్నెల, ఏఎన్ఎంలు లలిత, సుమలత, మొబైల్ ఐసిటిసి సిబ్బంది, ఆశా కార్యకర్తలున్నారు.

## వర్షాలు కురవాలని రేగడి మద్దికుంటలో కప్పతల్లి ఆట

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :**వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు కప్పతల్లి ఆట అడారు. వర్షాలు పడక రైతులు పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో గ్రామస్తులందరూ కలిసి వరుణ దేవునికి పూజలు నిర్వహించారు. కప్పల పెళ్లిలు చేసి ఇంటింటా తిరిగి కప్పతల్లి ఆటలాడారు. .ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లగా మహిళలు జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామదేవతలకు హనుమాన్ ఆలయంలో ,పెద్దమ్మ తల్లి కి పోచమ్మ తల్లికి ,బొడ్రాయి, గ్రామ దేవతల తో పాటు తదితర దేవతలకు గ్రామస్తులు జలాభిషేకం చేసి వర్షాలు కురవాలని దేవుని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మైపాల్ రెడ్డి, గ్రామస్తులు రవీందర్ రెడ్డి ,సతీష్, నరసయ్య,స్వామి ,తిరుపతి రెడ్డి ,వెంకట్ రెడ్డి ,రవీందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా రెండోసారి శివకుమార్ ఎన్నిక

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మల్లాపూర్ మండల బిజెపి పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడిగా లవంగా శివకుమార్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు మండల శాఖ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మండల ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ శ్రీనివాస్ లతోపాటు మండల బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శివ నియామకం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆబాది జమ్మికుంటలో రెవెన్యూ సదస్సు

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట మండల కేంద్రంలోని ఆబాది జమ్మికుంటలోని రైతు వేదికలో భూ సమస్యల పరిష్కారానికై గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో మొత్తం 415 ధరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు సత్యనారాయణ, శంకర్, ఎంపిఎస్ఓ రమేష్, సర్వేయర్ మనోజ్ రావుతో పాటు రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** నేరాలను నియంత్రించేందుకు వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో గురువారం ఎస్సై చిర్ర సతీష్ తన సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహించి సరైన నెంబర్ ప్లేట్ లేని 11 వాహనాలను సీజ్ చేశామని ఎస్సై పేర్కొన్నారు.సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన అనంతరం వాహనాలను వదిలి పెట్టడం జరిగిందని తెలిపారు .ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ అసాంఘిక శక్తులను,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు నేరాల అదుపు చేయడానికి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ,ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇలాంటి ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే పోలీసుల లక్ష మని తెలిపారు .తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ బోనాల జాతర

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు గురువారం ముఖ్యంగా ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మ తల్లిని ఆరాధ్య దైవంగా భావించి బోనాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ల, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా గుడికి చేరుకున్నారు. సంవత్సరంకు ఒకసారి నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి, బోనాలను నెత్తిన పెట్టుకొని, ఊరేగింపుగా డప్పు చప్పుళ్ల, శివసత్తుల పూనకాలు, పోతరాజుల నృత్యాలతో గ్రామంలోని పలు వీధుల్లోని ప్రాంతమంతా సందడిగా మారింది. గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు, ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

### టీబి అలార్ట్ ఇండియా ప్రోగ్రామ్ జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/ముత్తారం :**టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని టీబి అలార్ట్ ఇండియా ప్రోగ్రామ్ జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు.గురువారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కేంద్ర పరిధిలోని 5 సబ్ సెంటర్లో టిబి సర్వైవర్ల డాటా తీసుకున్నారు. గ్రామాల్లోని టీబి సర్వైవర్సతో కలిసి మాట్లాడారు. క్షయ నివారణకు అన్ని రకాల మందులు లభిస్తున్నాయని వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే వెంటనే నయం చేయవచ్చు అని గుర్తు చేశారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే ప్రతి ఒక్కరూ తమడ పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ కోసం పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే వెంటనే నివారించవచ్చునన్నారు. టీబి వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ ఆత్మాభిమానంతో వ్యవహరించాలని సూచించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు ఉచితంగా లభిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొనెల చూడాలన్నారు. టీవీ సర్వైవర్స్ తో మాట్లాడి వారరీ అనుమానాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావుతో పాటు గ్రేసీమని, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## గుడుంబా పట్టివేత

**ప్రజాపక్షం/ముత్తారం/ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని ఎగ్లాస్పూర్ వద్ద ఎక్సైజ్ సీఐ రాకేష్, ఎస్సై సాయికుమార్ అధికారులు గురువారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈవాహన తనిఖీల్లో 6 లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు.బానోతు శ్రీను, బానోతు ప్రతిభలను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు. గుడుంబా రవాణాకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గుడుంబాను తరలిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని మంథని ఎక్సైజ్ సిఐ రాకేష్, ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ హెచ్చరించారు. తనిఖీల్లో మంథని ఎక్సైజ్ సాయికుమార్,శ్రీను తదితరులు ఉన్నారు.

## ప్రతి రోజు యోగా సాధనతో ఆరోగ్యం

### యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంగా ఉంటారని ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బీ శ్రీనివాస్ టీ స్వప్న పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఉదయం కామన్ యోగా ప్రోటోకాల్ పై జిల్లా అధికారులు, సిబ్బందికి ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి శ్రీనివాస్ టి స్వప్న యోగ ఆసనాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు, ప్రాణాయామం ముద్రలు ధ్యానము తదితర అంశాలపై వివరిస్తూ చేయించారుప్రతి రోజు యోగా చేయడం వలన కలిగే లాభాలు, ఆరోగ్యం ఆనందం ఎలా పొందవచ్చు వంటి వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రామ్ రెడ్డి, ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ, డాక్టర్ సౌమిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ స్వరూప, డాక్టర్ కళ్యాణి, డీపీఎం తిరుపతి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలో అధికారికంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జూన్ 21న ఉదయం 7.30 గంటలకు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో కూనారం రోడ్డులోని ఆర్.కే గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లాలోని యువత, మహిళలు, ఉద్యోగులు, కళాకారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అసంఘటిత కార్మికులకు గృహ వసతి కల్పించాలని వినతి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అసంఘటిత కార్మిక సంఘం నాయకుడు సంటి గణపతి నేతృత్వంలోని బృందం గురువారం ఎమ్మెల్యేను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించించారు.ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమం అనంతరం గణపతి మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు ప్రభుత్వం తరపున ఇళ్ల స్థలాలు లేదా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని ఎమ్మెల్యేను కోరామని తెలిపారు.ఈ కీలకమైన అంశంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని,కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని గణపతి వెల్లడించారు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,కార్మిక నాయకులు సంటి రమాకాంత్ రాపల్లి కుమార్ పటేల్,మారుపాక రమేష్,బొంకురి పవన్,మల్లవరం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి నిధులతో బోర్ వేయించిన 'బండి'



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి వైకుంఠధామం, కనగర్తి పెద్దమ్మ తల్లి గుడికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తన ఎంపి నిధులతో బోర్ వేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, బిజెపి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, చంద్రారెడ్డి, రాజిరెడ్డి, కొడారి అయ్యప్ప, బైరెడ్డి సుధీర్, రవీందర్‌రెడ్డి, రామ్ శివ, రామ్ ప్రభాకర్, రామ్ శ్రీనివాస్, కోడం భిక్షపతి, రామ్ తిరుపతి తదితరులున్నారు.

## రాజకీయ అండ దండలతో భూ కబ్జాలు

### కన్నీళ్లు పెడుతూ కలెక్టరును ఆశ్రయించిన తల్లీకొడుకు

### -న్యాయం చేయాలని క్రిమిసంహారక మందుడబ్బాతో కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్యయత్నం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రోడ్డుప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయిన తన భర్తను మోసం చేసి తమకున్న వ్యవసాయ భూమిని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని పేర్కొంటూ తల్లీకొడుకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేటు వద్ద గురువారం పురుగులమందు డబ్బా పట్టుకొని కన్నీరుమున్నీరయ్యారు. తల్లీకొడుకు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన రాజు శంకరయ్య అనే విశ్రాంత సింగరేణి ఉద్యోగి కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదానికి గురై మతిస్థిమితం కోల్పోయాడని, తదనంతరం కోలుకున్నా ఆయన ఇంటిని, కుటుంబసభ్యులను వదిలిపెట్టి తిరుగుతున్నాడని తెలిపారు.ఇంటిని వదిలిపెట్టిన ప్రతీసారి ఎవరోఒకరు తిరిగి తీసుకువచ్చేవారని పేర్కొన్నారు. తన భర్త మానసిక పరిస్తితిని తెలుసుకున్న రాఘవపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేషం తన భర్త పేరున ఉన్న 4 ఎకరాల 28గుంటల భూమిని అక్రమం గా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఆరోపించారు. గతంలో ఒకసారి ఇదేవిధంగా ఇతరులకు భూమిని విక్రయించాలని చూడగా కొనుగోలు, అమ్మకాలు జరపకుండా కలెక్టరేటులో ఫిర్యాదు చేసి బ్లాక్ లిస్టులో పెట్టించినట్లు తెలిపారు. ఆడెపు వెంకటేషం తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి, అధికారులను మభ్యపెట్టి బ్లాక్ లిస్టులో ఉన్న భూమి స్టేటసును మార్చివేయించి పట్టా చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై కలెక్టరుకు లిఖితపూర్వక ఫిర్యాదు ఇచ్చినప్పటికీ తీసుకోలేదని వాపోయారు. తమకు అధికారులు న్యా యం చేయకపోయినట్లయితే కలెక్టరు కార్యాలయంలో ని ఆత్మత్యాగానికి పాల్పడుతామన్నారు. తమకు మాజీ సర్పంచ్ నుండి ప్రాణహాని ఉందని, అధికారులు స్పం దించి మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేషంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షుడిగా సమ్మయ్య ఎన్నిక



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ము త్తారం మండల టాటా మ్యాజిక్ యూనియన్ ఎన్నికలు గురువారం నిర్వహించగా టాటా మ్యాజిక్ యూనియన్ మండల అధ్యక్షుడిగా తోట సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా కాసూరి రమేష్, క్యాషియర్ గా అమ్ము శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా టాటా మ్యాజిక్ యూనియన్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సమ్మయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో టాటా మ్యాజిక్ మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఓనర్ల, డ్రైవర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా యూనియన్ బలోపేతం కోసం తమ వంతుగా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం తమకు సబ్సిడీపై వాహనాలు అందించాలని, ప్రభుత్వం నుండి వచ్చే అనేక సంక్షేమ పథకాలను ఆటో యూనియన్ డ్రైవర్లకు వర్తింపచేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ డ్రైవర్లతో పాటు ఓనర్లు ఉన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి హరిప్రసాద్ అన్నారు. గురువారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి పాఠశాలలోని నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు అధ్యాపకులతో కలిసి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించాలని బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి ఇంటింటికి అధ్యాపకులు తిరిగి తెలపడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలోనే సకల సౌకర్యాలు ఉంటాయన్నారు. విద్యార్థులకు రెండు జతల బట్టలతోపాటు నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, రుచికరమైన మధ్యాహ్నం భోజనం అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మాదేవి, రాంబాబు,డి మల్లయ్య,సునీల్, శైలజ,మమత, పద్మ, మల్లయ్య, శైలజ, ప్రసుమతి,వేణుగోపాల్, రాజేశ్వరి,ప్రవీణ్ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు,అంగన్వాడీ టీచర్స్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వ్యక్తులతోనే ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగ్

### దుర్శేడ్ గ్రామంలో రైతులు, స్థానికుల ఇబ్బందులు

**ప్రజాపక్షం/కొత్తపలి:**కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్ గ్రామంలో లైన్‌మెన్ లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులతో ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగ్ చేయించుకునే దుస్థితి ఏర్పడింది. గత రెండేళ్ల క్రితం ఇక్కడ పనిచేసిన మారుతి అనే లైన్‌మెన్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు లైన్‌మెన్‌ను నియమించకపోగా కనీసం తాత్కాలిక వ్యక్తిని సైతం కేటాయించలేదు. విద్యుత్ సమస్య ఏర్పడిన ప్రతి సారి ప్రైవేట్ వ్యక్తులను తీసుకొచ్చి రైతులు, గ్రామస్తులు సమస్యను తాత్కాలికంగా పరిష్కరించుకుంటున్నారు. అసలే వర్షాకాలం మరో వైపు పంట సాగు మొదలైన క్రమంలో విద్యుత్ అవసరాలు ఎక్కువగానే ఉంటాయి. కాగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులు, రిపేరింగ్ చేయాలంటే ఎంతో నైపుణ్యత ఉండాల్సిన అవసరం ఉంటుంది. అది లైన్‌మెన్‌కు సాధ్యమవుతుంది. కాగా ప్రైవేట్ వ్యక్తులు ఈ ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగ్ చేసే క్రమంలో ప్రమాదానికి గురైతే బాద్యత ఎవరిదనే ప్రశ్న ఎదురవుతోంది. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా నిండు ప్రాణాలు గాల్లో కలవాల్సిందే కదా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇకనైనా అధికారులు మొద్దు నిద్ర వీడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అసంక్రమిత వ్యాధులపై అవగాహన

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** అసంక్రమిత వ్యాధులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అవగాహన కల్పించారు. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించి హాజరు పట్టికను పరిశీలించారు. అవుట్ పేషెంట్ రిజిస్టర్‌లను ఇతర రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిశుభ్రతను పరిశీలించి అన్ని వేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎన్సిడి క్లినిక్‌లో అసంక్రమిత వ్యాధుల రిజిస్టరైన రెడ్ పుస్తకం, బ్లూ పుస్తకములను పరిశీలించి అందులో అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారి మందులు ఇస్తున్న తీరును పరిశీలించారు. పిఓఎంహెచ్‌ఎన్ డాక్టర్ సన జవేరియా, కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి డాక్టర్ నజియా, డిపిఒ ఎన్‌ఎహెచ్‌ఎం స్వామి, సాగర్, బిఎంఎస్ డాక్టర్లు, పాల్గొన్నారు.

## అచ్చంపేట్‌లో మోదీ పాలన పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో 11 సం.ల మోదీ పాలన పోస్టర్‌ను స్థానిక నాయకులు గురువారం ఆవిష్కరించారు. అనంతరం మంద ధర్మరాజు హోటల్ వద్ద రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు మాట్లాడుతూ భారతదేశంలో ప్రధాని మోదీ తీసుకువచ్చిన సంస్కరణలు, పెను మార్పులను ప్రజలకు వివరించారు.మండల అధ్యక్షుడు నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల నివారణకు వైద్య శిబిరం..

**ప్రజాపక్షం/నర్సాపూర్(జి):**వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నర్సాపూర్ మండలం కుస్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది సూచించారు.గురువారం నాడు కుస్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా ముందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యులు ప్రియాంక,ఆరోగ్య కార్యకర్త రాజేశ్వర్ మాట్లాడుతూ,వర్షాకాలంలో అంటురోగాలు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వాటిని నివారించవచ్చని తెలిపారు.ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ,దోమల బెడద లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటివి పాటించాలని వారు సూచించారు.సూపర్వైజర్‌దుర్గభవాని,సహారా,ఆరోగ్య కార్యకర్తజగన్,ఆశాకార్యకర్తలుపాల్గొన్నారు .

## ఉచిత దంత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :**సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్‌పియం) స్పర్శ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సంఘం బస్తి వార్డు నెం.5లోని మండల పరిషత్ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కీర్తి పాఠశాలలోని 45 మంది విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. విద్యార్థులు నోటి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. మంచి నోటి పరిశుభ్రతను కాపాడుకోవడం, అవసరమైన దంత సంరక్షణ దినచర్యలు పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అనంతరం నోటి పరిశుభ్రత సంబంధిత వస్తువులను పంపిణి చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సిర్పూర్ పేపర్ మిల్లు జిఎం హెచ్‌ఆర్ ఐఆర్ ఎంఎస్ గిరి,సిఎస్‌ఆర్ మేనేజర్ రేవతి, మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్‌లు సందర్శించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా జిఎం గిరి మాట్లాడుతూ ఎస్‌పియం స్పర్శ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలతో పాటు పలు పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుఖియా బాను , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నిర్మల్ 4వ పట్టణ మహాసభలు

### నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ;**భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ) నిర్మల్ 4వ పట్టణ మహాసభలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్.విలాస్ ఆధ్వర్యంలో ఈ మహాసభల్లో నూతన పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభల్లో పట్టణ కార్యదర్శిగా కామ్రేడ్ భూక్యా రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే,పట్టణ సహాయ కార్యదర్శిగా కామ్రేడ్ అబ్దుల్ నసీర్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.నూతన పట్టణ కౌన్సిల్ సభ్యులు 4వ పట్టణ మహాసభలు క్రింద పేర్కొనబడిన వారిని పట్టణ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి.ఈ మహాసభల్లో నిర్మల్ పట్టణ అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం పలు కీలక తీర్మానాలను ఆమోదించారు.టెక్స్‌టైల్ మిల్లు స్థాపన నిర్మల్‌లో ఒక ఒక టెక్స్‌టైల్ మిల్లును స్థాపించాలని,తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు,**

నిర్మల్ లో ప్రభుత్వ పరంగా ఒక ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని,ఉన్నత విద్యను పేద విద్యార్థులకు సైతం అందుబాటులోకి తీసుకురావాలని తీర్మానించారు.

**రోడ్లు,కెనాల్స్ నిర్మాణం:**

పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్లను అభివృద్ధి చేయాలని,వర్ష కాలంలో నీరు ప్రవహించడానికి వీలుగా కెనాల్స్ (కాలువలు)ఏర్పాటు చేయాలని కోరారు.

**స్కీం వర్కర్లకు మద్దతు..**

అంగన్‌వాడీ,మధ్యాహ్న భోజనం,ఆశ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇళ్లు,ఖాళీ స్థలం ఉన్నవారికి రూ.5లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.పద్మ కుమారి,రాణి,వనమాల,రాథోడ్ పుండాలిక్,ఫయాజ్,సతీష్,మసీర్,జింక లక్ష్మి ,నర్సా, నసీర్,భూక్యారమేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :**కాగజ్‌నగర్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఆధ్వర్యంలో గురువారం అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకున్నారు. నాలాలో అక్రమంగా నిర్మించిన ప్రైవేట్ స్కూల్ గదులను అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలో ఉన్న ప్రధానమైన నాలాను ఆక్రమించి విఐపి స్కూల్ యాజమాన్యం 6వ, 7వ తరగతి విద్యార్థుల కోసం గదులు నిర్మించిందని తెలిపారు. పాఠశాల యాజమాన్యానికి రెండు నోటీసులు ఇచ్చినా వారు స్పందించలేదని ఆయన పేర్కొన్నారు. వచ్చేది వర్షాకాలం, నాలాలో ఉన్న పిల్లర్లు కూలి ప్రమాదం జరిగే అవకాశం ఉంద కమిషనర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాలా పైన ఉన్న ఎటువంటి అక్రమ నిర్మాణాలనైనా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి తొలగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నాలా పైన ఎటువంటి నిర్మాణం ఉన్నా ప్రజలకు ఇబ్బంది అవుతుందంటే, ఖచ్చితంగా ఆ నిర్మాణాన్ని తొలగిస్తామ ఆయన వెల్లడించారు. పాఠశాలలో 6వ, 7వ తరగతులలో 30 నుండి 40 మంది 12, 13 సంవత్సరాల చిన్న విద్యార్థులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అందుకే దీనికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి తొలగించామని కమిషనర్ తెలిపారు. చిన్న వర్షానికి ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని ప్ర జలు ఫిర్యాదు చేశారని ఆయన అన్నారు. విద్యార్థులకు న ష్టం కలగకూడదనే ఉద్దేశంతో, నాలాలో అక్రమంగా ని ర్మించి నడుపుతున్న ఈ స్కూల్‌పై ఫిర్యాదు రావడంతో పోలీసుల బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టామని వివరించారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి కట్టడాలు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ అంజయ్య హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్నీ వర్గాలకు సమన్యాయం..



**ప్రజాపక్షం/కుంటాల :**కాంగ్రెస్ పార్టీతోనే పేద వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర పరిశీలకుడు ఎం.డీ.ఆవేజ్ అన్నారు.కుంటాల మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు.కేటిఆర్ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని,కాంగ్రెస్ శ్రేణులు సోషల్ మీడియా ను ఉపయోగించాలని సూచించారు.గ్రామ,బూత్ మండల స్థాయి నుండి కమిటీలను ఏర్పాటు చేసి అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు.పార్టీ పదవుల్లో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఇచ్చేందుకు గ్రామ స్థాయి నుండి ఆశావహుల అప్లికేషన్లు తీసుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేసి పదవులు కట్ట బెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కుచాడి శ్రీహరి రావు,మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలాచారి,మాజీ ఎమ్మెల్యేలు నారాయణ రావు పటేల్,విట్టల్ రెడ్డి,మాజీ జడ్పి చెర్మెన్ జుట్టు అశోక్,ఆత్మ చెర్మెన్ లు గన్ను నర్సారెడ్డి,వివేకనంద,ఫ్యాక్స్ చెర్మెన్ సట్ల గజ్జరాం,డీ.సీ.బీ డైరెక్టర్ వెంకటేష్,స్థానిక నాయకులు బోజారాం పటేల్,బుచ్చన్న,అశోక్ రెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు బాసటగా రైతు భరోసా..

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్...



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :**వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం క్రమంగా రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.బుధవారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం రూ.156.95 కోట్ల రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,54, 195 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డిబిటి) ద్వారా నిధులు చేరాయని వివరించారు.మిగిలిన రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు.రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు,వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ఈ పథక ప్రయోజనమని పేర్కొన్నారు.పెట్టుబడి భారం తగ్గడం వల్ల సాగు పనులను ముందుగానే ప్రారంభించేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు.చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్ప ష్టం చేశారు.పంట ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు హర్షంవ్యక్తంచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

## యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి...

### సబ్ కలెక్టర్ కిరణ్మయి

**ప్రజాపక్షం/బాన్సువాడ :**యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని యోగ ద్వారా ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులకు యోగపై యోగ శిక్షకులు శ్రీనివాస్ గౌడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రతి నిత్యం యోగ సాధన వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందని, యోగ శాస్త్రం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగినట్లయితే ప్రతి ఒక్కరి జీవితం ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నిత్య యోగాసన పద్ధతి చిత్రాల గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎల్‌పివో సత్యనారాయణ రెడ్డి, మునిసిపల్ కమిషన్ శ్రీహరి రాజు, ఎంపిడిఒముజాహిద్, ఆయా కార్యాలయాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో యోగా డే

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ సాంఘీక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల/పాఠశాల ప్రాంగణంలో గురువారం యోగాడే గురించి అవగాహన కార్యక్రమం నిరన్వహించారు. మండల ఆయుర్వేద వైద్యాధికారి రత్నం ఆధ్వర్యంలో యోగా శిక్షకులు క్రాంతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా డే ను పురస్కరించుకుని ముందస్తుగా విద్యార్థులకు పలు యోగాసనాలు వేయించారు. యోగాతో ఆత్మస్థైర్యం బలపడుతుందన్నారు. క్రమం తప్పకుండా రోజూవారి వ్యాయామంలో యోగాను అలవర్చుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, ఎస్.వి.పి ప్రిన్సిపాల్ గణపతి, పిఇటి శ్రీధర్, పిడిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇఒ



**ప్రజాపక్షం/నిజాం-సాగర్:** ఉమ్మడి నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల పరిధిలోని ప్రైవేటు బడులను మండల విద్యాశాఖ అధికారి అమర్‌సింగ్ గురువారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భ ం గా ఆయన పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాళ్ళతో మాట్లాడు తూ ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసూల్ చేయాల ని, అధిక మొత్తంలో ఫీజులు తీసుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, డ్రె స్ మెటీరియల్ విక్రయించరాదన్నారు. దీంతోపాటు పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

## జుక్కల్ ఎమ్మెల్యేకు స్థానిక నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/నిజాంసా-గర్:**జుక్కల్ ఎమ్మెల్యే గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో వైద్యుల పర్యావేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాడు జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని లక్ష్మీకాంతారావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడి నియోజకవర్గ పరిస్థితి, ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, వాటి పురోగతి తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కలిసికట్టుగా కృషిచేయాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పిట్లం ఎఎంసి చైర్మెన్ మనోజ్‌కుమార్, ఇరు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, రవీంధర్‌రెడ్డి, నాయకులు గుర్రపు శ్రీనివాస్, ప్రజాపండరి, సవాయిసింగ్, లోక్యానాయక్, లక్ష్మయ్య, ప్రవీణ్‌కుమార్, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

## ఏకరూప దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఏకరూప దుస్తులను ఎంపిడివో అందజేశారు.మండలంలోని పురాణీపేట్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం నాడు ఐకెపి అధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యులు కుట్టిన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క స్కూలు వెళ్ళె పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దు స్తులు ,నాణ్యమైన విద్యా,మధ్యాహ్న భోజనం అందజేస్తుందన్నారు.పిల్లలు టివిలు,సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సినియర్ సిసిలు కుంట శ్రీనివాస్,నరేష్,పాఠశాల సిబ్బంది,కాంగ్రెస నాయకలు దైడి సురేష్,సాగర్,క్రాంతి మహిళ సంఘాల సభ్యులు తదితరలు పాల్గోన్నారు.

## జంబారా సేవాసంఘ్ ఎన్నికలు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**జిల్లా జంజారా సేవా సంఘం అధ్వర్యంలో ఆర్మూర డివిజన్ పరిధిలోని కమ్మర్‌పల్లి,ఏర్గట్ల మండలాల అధ్యక్షులను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి భూక్యా లక్ష్మ ణ్ నాయక్ తెలిపారు.గురువారం నాడు జరిగిన ఆయా మండలాల ఎన్నికల్లో కమ్మర్‌పల్లి అధ్యక్షునిగా మాలావత్ ప్రకాష్,ప్రధాన కార్యదర్శిగా లకావత్ గంగాధర్‌ను ఏర్గట్ల అధ్యక్షునిగా రాథోడ్ ఆంజనేయులు నాయక్,ప్రధాన కార్యదర్శిగా మాలావత్ భీమా నాయక్‌ను తాండా నాయక్‌లు,కార్భరీలను ఏకగ్రీవరంగా ఎన్నుకున్నారని అన్నారు.ఈ సందర్భగా నూతనంగా ఎన్నికై కార్యవర్గ సభ్యులు తమజాతి అభ్యూన్నతికి తమవంతు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘ్ మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రునాయక్,డివిజన్ ఎన్నికల పర్యావేక్షకులు శర్మ నాయక్ తదితరలు పాల్గోన్నారు.

## గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/కోటగిరి:**కోటగిరి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన సతీష్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ సీతలే రమేష్ దాతల సహాయంతో రూ. 18వేలు సేకరించారు. అనంతరం దత్తు పటేల్, కిరణ్, పంచారెడ్డి, అనిల్, వాసు లు కలిసి రాంపూర్ కు వెళ్లి ఆ డబ్బులను సతీష్ కుటుంబ సభ్యులకు అందచేశారు. దీంతో స్నేహితులకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. జక్రాన్ పల్లి మండలం కేశ్‌పల్లిలో గురువారం నిర్వహించి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా ? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని సంబంధిత రిజిస్ట్రర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ రిజిస్ట్రర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంలో పని చేయాలని అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అనంతరం



మెండోరా తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి భూభారతిపై పైలెట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలోని 8 గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా సేకరించిన దరఖాస్తులను పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. వివిధ కారణాలతో రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు తీసుకోవాలని, అన్ని అర్జీలు పరిష్కరించిన మీదట భూ సంబంధిత సమస్యలు మళ్లీ తెరపైకి రాకూడదన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, తహసీల్దార్ కిరణ్మయి, సంతోష్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుకను అందించాలి

### జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణ రెడ్డి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**ఇందిరమ్మ పథకం క్రింద నిర్మిస్తున్న ఇండ్లకు లబ్ధిదారులకు ఇసుకను అందుబాటులో ఉండేలా చోరవ చూపాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఎక్కడ కూడా ఇసుక కొరత కారణంగా ఇండ్ల నిర్మాణాల్లో జాప్యం జరుగుతుందనే ఫిర్యాధులు రాకుడదని అన్నారు.గురువారం నాడు ఆయన బాల్కోండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బాల్కోండ మండల కేంద్రంలో 41 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా లబ్ధిదారులందరు ఇండ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్న నేఫథ్యంలో లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.అందులో భాగంగా ఇండ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చే వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారలను ఆదేశించారు.ఇండ్ల నిర్మాణాల విషయంలో ఏమైన ఇబ్బందులు ఉంటే ఆర్డివో దృష్టికి తెవాలని సూచించారు.అకాల వర్షాలు కురుస్తే వాగులు,నదులలో వరద జలాలు చెరుకోని ఇసుక లభ్యత ఉండదని కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకోని సరిపడ ఇసుక నిలవ్వలను ఇందిరమ్మ లబ్దిదారులకు సమకూర్చుకునేలా చూడాలన్నారు.లబ్దిదారులను ప్రోత్సహిస్తు త్వరితగతిన నిర్మాణాలు పూర్తీ చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణ రెడ్డి సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో రాజా గౌడ్,ఎంపిడివో విజయ్ భాస్కర్ తదితరలు ఉన్నారు.

## మాదక ద్రవ్యాలకు నో చెబుదాం...

### మాదకద్రవ్య రహిత జిల్లాగా ఉంచుదాం...




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్:**మాదకద్రవ్యాలకు నో చెబుదాం.. మాదక ద్రవ్య రహిత జిల్లాగా నిజామాబాదును ఉంచుదాం అన్న నినాదంతో యువత ఉండాలని సీనియర్ న్యాయ సహాయ సేవకులు జీవన్‌రావు అన్నారు. గురువారం నిజామాబాద్‌లోని కాకతీయ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మహిళా కళాశాల, ఎస్ఆర్ కళాశాలలో ఈనెల 26న మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించాలని, అందుకు సంబంధించి జిల్లా న్యాయసేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో గోడప్రతులను ప్రతి కాలేజ్ నోటీసు బోర్డులో పెట్టిస్తు 26న ప్రతి పిల్లవాడితో ప్రతిజ్ఞ చేసేవిధంగా చూడాలని ఆయా కళాశాలల యాజమాన్యానికి తెలిపారు. ఈ సందర్భంగా పిఎల్‌విలు బాబా గౌడ్, ఉమా మహేశ్వర్ రావు, సత్యనారాయణ, రఘు, తదితరులు ఆయా కళాశాల యాజమాన్యాలకు మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తు అతికించారు.

## ఎడపల్లి బిజెపి సోషల్ మీడియా కన్వీనర్‌గా ప్రేమ్ నియామకం



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండల భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎడపల్లికి చెందిన ప్రేమ్‌ను నియమించారు. ఈ మేరకు ఎడపల్లి మండల బిజెపిపార్టీ అధ్యక్షుడు కోల ఇంద్ర కరణ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ చేతుల మీదుగా ప్రేమ్ కు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రేమ్ నియామకం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రేమ్ తన నూతన భాద్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా మలేరియా అధికారి డా,తుకారాం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**వర్షాకాలం నెఫథ్యంలో సిజనల్ వాధులు ప్రభలుతుంటాయి కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి డా,తుకారాం అన్నారు.గురువారం నాడు ఆయన భీమ్‌గల్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో వంద రోజుల ప్రణాళికలో భాగంగా చెపట్టిన అవగాహన సదస్సులో ఆయన కమిషనర్ గోపు గంగాధర్‌తో కలిసి పాల్గోన్నారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతు వర్షాకాలంలో వాధులు ఎక్కువగా ప్రభులుతాయి కావున ప్రజలందరు జాగ్రాత్తగా ఉండాలని వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైధ్యాధికారి డా,అజయ్,డా,శ్వేతా,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెజె నర్సయ్య, ఇందిరమ్మకమిటి సభ్యులు ,ఎఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,మొప్మా సిబ్బంది,వార్డు అధికారలు తదితరలు పాల్గోన్నారు.

పట్టణంలో పారిశుద్ధ్య లోపాలు లేకుండా చూస్తాం

## పట్టణంలో పారిశుద్ధ్య లోపాలు లేకుండా చూస్తాం

### వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలో ఎలాంటి పారిశుద్ధ్య లోపాలు లేకుండా చూస్తామని మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పలు డ్రైనేజీలను, లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు వర్షాకాలంలో పట్టణంలో డ్రైనేజీలను, లోతట్టు ప్రాంతాలను పరిశీలించామని చెప్పారు. డ్రైనేజీలలో నీరు ఆగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధాన రహదారుల గుండా లోతట్టు సమీప ప్రాంతాలలో డ్రైనేజీల ఏర్పాటుకు పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాషా మహినోద్దీన్, శరత్ రెడ్డి, దాము, మున్సిపల్ అధికారులున్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ మండలం బెల్లాల్ తండాలో సేవలాల్ మహారాజ్ మందిరంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కాట్రోత్ మున్సి నాయక్ ఎలక్షన్ ఆఫీసర్‌గా, తండాల నాయక్ కార్బారి ల ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. బోధన్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా డేగవత్ దూప్‌సింగ్ నాయక్, జాదవ్ ప్రవీణ్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోధన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నునావత్ విశ్వనాథ్ నాయక్, విస్లావత్ శ్రీను నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా కమిటీ సభ్యులను, కార్యవర్గ సభ్యులను ఉపాధ్యక్షులను, కోశాధికారులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తారచంద్ నాయక్, గణేష్ నాయక్, సంజీవ్ నాయక్, రవిదాస్ నాయక్, విఠల్ నాయక్, కిషోర్ నాయక్, సాయి కృష్ణ, వెంకటేష్ నాయక్, సంతోష్ నాయక్, రమేష్ నాయక్, పవన్ నాయక్, బంతి నాయక్, రమేష్ నాయక్, మూడ్ శివరాం నాయక్, రాములు నాయక్, కేలోత్ రమేష్ నాయక్, రామ్ కిషన్ నాయక్, గోపాల్ నాయక్, బాబు నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

## నందిపేట్‌లో రక్తదాన శిబిరం




**ప్రజాపక్షం/నందిపేట్ :**నందిపేట్ మండల కేంద్ర ంలో గురువారం కాంగ్రెస్ పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా సుఖీభవ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆర్మూ ర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సహకారంతో జరిగింది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జయంతి వేడుకలు









**ప్రజాపక్షం / మందమర్రి :**మందమర్రి పట్టణంలోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశానికి అంకితమైందని, రాజీవ్ గాంధీ మరణానంతరం సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి, పార్టీని ముందుకు నడిపి అధికారంలోకి తీసుకురావడానికి ఎనలేని కృషి చేశారని అన్నారు.ఈ జయంతి వేడుక కార్యక్రమంలో ఎస్‌సి సెల్ పట్టణ అధ్యక్షుడు నెరవట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, మైనార్టీ అధ్యక్షుడు ఎండి జమీల్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి హఫీజ్, పట్టణ అధ్యక్షుడు ఉదయ్, యువజన కాంగ్రెస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

**బాన్సువాడ :**బాన్సువాడ పట్టణంలోని కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ నివాసంలో గురువారం ఏఐసిసి అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, రాష్ట్రంలో ప్రభుత్వం రాగానే ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో కులగణన చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మదుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నార్ల సురేష్ గుప్తా,మాజీ ఎంపిపి విజయ ప్రకాష్, నాయకులు కృష్ణారెడ్డి, అసద్, మోహన్ నాయక్, పోతిరెడ్డి, మన్సూర్, నార్ల రవీందర్ గుప్తా, సాహెబ్, అందె రమేష్, రాజేశ్వర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

**ఆర్మూర్ :**దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్‌గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసిసి అగ్రనాయకుడు, ఎంపి రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మండలంలోని ఫతేపూర్ గ్రామంలో గురువారం ఘనంగి జరిపించి బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు ఆశాజ్యోతి త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన నాయకుడు రాహుల్‌గాంధీ అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తలారి పోషన్న, బత్తుల ప్రవీణ్, ఫతేపూర్ చేపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సునీల్‌రెడ్డి, శ్రీకాంత్, నాయకులు నూత్‌పల్లి భాస్కర్, ప్రవీణ్, లవణ్ తదితరులు పాల్గొన్నారు.

**నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్,ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్నదిన వేడుకలు నిర్వహించారు.మొదటగా కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు.అనంతరం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగాల కు టుంబం నుండి వచ్చిన నాయకుడు భావి భారత ప్రధాని దేశంలోని యువతకు మార్గదర్శకంగా నిలబడుతున్నారని దేశం కోసం మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఇటువంటి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాసీనియర్ నాయకులు ,బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అ ధ్యక్షుడు బద్దం పోత రెడ్డి,మండల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు

**నిర్మల్ టౌన్:**పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ జన్నదిన వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోనిడిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సదర్భందగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.పీసీసీ పరిశీలకులు అవేజ్‌డిసిసి అధ్యక్షులు శ్రీహరిరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ,బీసీ అన్నిన వర్గాలకు పార్టీలో సముచిత స్థానం కల్పించి వారి సంక్షేమానికి రాహుల్ గాంధీ పాటుపడుతున్నారని అన్నారు.ఇందులో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్,నిర్మల్,సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సోమా భీమ్ రెడ్డి,అబ్దుల్ హాది,మాజీ మునిసిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్,పట్టణ అధ్యక్షుడు చిన్ను,మాజీ ఎంపీపీ లు కొరిపల్లి రామేవ్వర్‌రెడ్డి,పొద్దే అనిల్,మాజీ ఏఎంసీ దేవేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ మాజీ కౌన్సిలర్లు మండల అధ్యక్షులు ఓడ్నాలా రాజేశ్వర్,సాగర్‌రెడ్డి,తక్కల,మధుకర్ రెడ్డి,దేవరకోట ఆలయ చైర్మన్ కొండా శ్రీనివాస్,సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో గురువారం భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు ఆధ్వర్యంలో మండలంలోని అన్నీ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తల సమాక్షంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గిర్మాజీ గోపి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ భూమన్న, గురువయ్య, వై శ్రీ మోర్తాడ్ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అర్గుల్ రమేష్, నసీర్, తదితరులు పాల్గొన్నారు.





## సూచిక బోర్డును ఢీకొన్న స్కూటీ ఇద్దరికీ గాయాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ నుంచి ఎడపల్లి వైపు స్కూటిపై వెళ్తున్న ఇద్దరు యువకులు ప్రమాదవశాత్తు రైల్వే సూచిక బోర్డును ఢీకొని తీవ్ర గాయాలైన ఘటన ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీ ఫారం వద్ద చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ కోటగల్లీకి చెందిన ఇద్దరు యువకులు డిఎస్ 16 టీకే 056 నంబర్ గల స్కూటి పై ఎడపల్లి వైపు వెళ్తుండగా ఎమ్మెస్సీ ఫారం వద్ద ప్రమాదశాత్తు రైల్వే సూచిక బోర్డును ఢీకొన్నారు. ఈ ఘటనలో ఒకరికి కాలు విరగగా, మరోకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌లో నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## రోడ్డుపై ఇసుక.. ప్రధాన రహదారిపై ప్రమాదాల పరంపర



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండల కేంద్రం శివారులోని సాటాపూర్ గేటు వద్ద నిజామాబాద్ బోధన్ ప్రధాన రహదారిపై పేరుకపోయిన ఇసుక ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాల నిలయంగా మారింది. రోడ్డుపై ప్రమాదకరంగా పేరుకుపోయిన ఇసుక కారణంగా వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. గతకొద్ది రోజులుగా వర్షాల వల్ల ఈ ప్రాంతంలో రోడ్డుపై ఇసుక పేరుకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. జారి పడుతూ తీవ్ర గాయాల పాలవుతున్నారు. ఇప్పటికే పలువురు వాహనదారులు ఈ ఇసుక కారణంగా ఆస్పత్రి పాలయ్యారు. ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి కావడంతో ఇసుక వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మరింత ఎక్కువగా ఉంది. సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుపై పేరుకపోయిన ఇసుకను తొలగించి, వాహనదారులకు సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో మరింత పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. లేని పక్షంలో మరింత పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## నెహ్రూ నగర్‌లో పంచాయతీ స్థలం కబ్జా

### అధికారుల నిర్లక్ష్యంపై మసీదు కమిటీ ఆగ్రహం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం నెహ్రూ నగర్ గ్రామంలో మసీద్ ఇసాలిక్ కు వెళ్లే దారిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మసీదు కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. పంచాయతీ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఈ ఇంటిపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మసీదు కమిటీ అధ్యక్షుడు సాధిక్ ఆరోపించారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపీవోను మసీదు కమిటీ సభ్యులు కోరారు. దీనిపై గురువారం ఎంపీవో మన్మోహన్ శాస్త్రి, గ్రామ కార్యదర్శి రాజేందర్, మసీదు కమిటీ సభ్యులు నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. అయితే స్థలాన్ని పరిశీలిస్తున్న సమయంలో అక్రమ నిర్మాణం చేపడుతున్న వ్యక్తులు తమపై గొడవకు దిగారని, దీంతో అధికారులు వెను తిరిగి వెళ్లిపోయారని సాధిక్ తెలిపారు. సాధిక్ మాట్లాడుతూ.. పంచాయతీ స్థలంలో ఇంటి నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇంటి నిర్మాణం ప్రారంభం కాకముందే తాము పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు. అయినప్పటికీ, ఎంపీవో గాని, గ్రామ పంచాయతీ కార్యదర్శి గాని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రస్తుతం బేస్‌మెంట్ స్థాయి పనులు పూర్తయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ భూమి కబ్జా విషయంలో అధికారుల నిర్లక్ష్యం వల్లే మసీదుకు వెళ్లే దారి కబ్జాకు గురైందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మసీదు కమిటీ డిమాండ్ చేస్తుంది.

